RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 60 | పేజీలు : 4 | మంగళవారం 1 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



### ఎస్‌సీఓ సదస్సు వేదికగా

## దాయాది చిల్లర చేష్ట

- గ్రూప్ ఫోటోలో మోదీని క్రాప్ చేసిన పాక్
- ఎస్సీఓ సదస్సు గ్రూప్ ఫోటోలో మోదీని తొలగించిన పాక్
- క్రాప్ చేసిన ఫోటోను షేర్ చేసిన పాకిస్థాన్ పీఎంఓ
- ఇది పాక్ చిల్లరబుద్ధికి నిదర్శనమంటూ నెటిజన్ల విమర్శలు

# సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

- నీట్ పేపర్ లీకేజీ ఆందోళనకారులపై ఎఫ్ఐఆర్‌లు ఎత్తివేత..
- ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు రద్దు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం
- ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడి

**హైదరాబాద్/అమరావతి**

నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట లభించినట్లైంది. ఈ మేరకు సుప్రీంకోర్టు మంగళవారం నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడించింది. ఢిల్లీ, అసోం, పశ్చిమ బెంగాల్, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో ఆందోళనలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను కోర్టు కొట్టివేసింది. ఢిల్లీ పరిధిలో జంతర్‌మంతర్ వద్ద జూలై 20-25 వరకు జరిగిన నిరసనలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అయితే, ఈ ఆందోళనల్లో పాల్గొన్న వారిపై ఎలాంటి కేసులు ఉండవు. కానీ, ఈ నిర్ణయం అందరికీ వర్తించదు. గతంలో క్రిమినల్ కేసులు ఉన్నవారిపై మాత్రం ఎఫ్ఐఆర్‌లు కొనసాగుతాయి. అలా, 2,873 మందిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు మాత్రం కొనసాగుతాయని కోర్టు తెలిపింది. నీట్ ఆందోళనలపై అన్ని రాష్ట్రాల్లో నమోదైన కేసులు కొట్టివేయాలని ప్రభుత్వాలను ఆదేశించింది. మరోవైపు నీట్ పేపర్ లీకేజీ కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందించే విషయంపై కూడా సుప్రీంకోర్టు స్పందించింది. పరిహారం అందించేందుకు మూడు నెలల్లో విధి విధానాలు రూపొందిస్తామని ప్రభుత్వం తెలిపినట్లు కోర్టు వ్యాఖ్యానించింది.



## ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు



- 5 కొత్త కేటగిరీలు..
- అక్టోబర్ 1 నుంచి రూ.200 ఛార్జ్!
- ఎన్‌పీఎస్ పథకాలకు కొత్త వర్గీకరణ విధానం
- ఈక్విటీ ఆధారంగా ఐదు కేటగిరీలు
- అక్టోబర్ 1 నుంచి రూ.200 చెరిక ఛార్జీ
- రూ.50 చొప్పున నాలుగు విడతల్లో వసూలు
- స్పష్టంగా కనిపించనున్న రిస్క్, రాబడులు, ఛార్జీలు



### ఏపీలో ఆ విద్యార్థులకు

## గుడ్ న్యూస్..

- మూడు రోజుల్లో 'తల్లికి వందనం' నిధులు
- మూడు రోజుల్లో 'తల్లికి వందనం' పథకం నిధుల విడుదల
- ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆర్థిక సాయం
- సాంకేతిక కారణాలతో ఆలస్యమైనట్లు వెల్లడి
- గతంలో అందని అర్హులకు కూడా ఈసారి జమ
- సుమారు 2.80 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

### ఎంత సేవ చేసినా మీ రుణం

# తీర్చుకోలేను

- రాష్ట్రాభివృద్ధికి మీ సలహాలు, సూచనలు చెప్పండి
- సంక్షేమం పేదవాడిని నిలబెట్టాలి.. తాత్కాలిక ఉపశమనం ఉండాలి
- "ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా.. ఉచిత బస్సులు తెచ్చాం
- దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు ఇస్తున్నాం
- పేదల సేవ కోసమే మొగల్తూరు వచ్చాను
- సీఎం స్థాయిలో అనేక మార్పులు చేశాను.



**మొగల్తూరు**

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇంకా బాగా జరగాలి.. అందుకోసం సలహాలు, సూచనలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం పేదవాడిని నిలబెట్టాలి.. తాత్కాలిక ఉపశమనం ఉండాలన్నారు. "ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా.. ఉచిత బస్సులు తెచ్చాం. దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు ఇస్తున్నాం. పేదల సేవ కోసమే మొగల్తూరు వచ్చాను. సీఎం స్థాయిలో అనేక మార్పులు చేశాను. ఎంత సేవ చేసినా మీ రుణం తీర్చుకోలేను. అనేక సంస్కరణలకు నాంది పలికాం.. - మిగతా3లో

### హాట్‌టాపిక్‌గా

# ఢిల్లీ పరిణామాలు

- ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్..
- ఒకేరోజు హస్తినబాట పట్టిన కీలక నేతలు
- కేంద్రమంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీల నేపథ్యంలో పాలనాపరమైన అంశాలతో పాటు పార్టీ వ్యవహారాలపై కూడా చర్చలు జరిగే అవకాశం
- సురేఖ వెళ్లిన ఫ్లైట్‌లోనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి కూడా ఢిల్లీ వెళ్లడం ఆసక్తి రేపుతోంది
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ



**హైదరాబాద్**

తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఒకేరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఢిల్లీ బాట పట్టడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కేంద్రమంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీల నేపథ్యంలో పాలనాపరమైన అంశాలతో పాటు పార్టీ వ్యవహారాలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్.. ఒకేరోజు హస్తినబాట పట్టిన కీలక నేతలు తెలంగాణ కాంగ్రెస్ జ/హ ఢిల్లీ. హస్తం పార్టీ కీలక నేతలంతా హస్తిన బాట పట్టడంతో.. అసలు ఏం జరుగుతోందన్న చర్చ జోరందుకుంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పలువురు కేంద్రమంత్రులతోనూ భేటీ అయ్యే అవకాశం ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలతో కూడా రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశం ఉండడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక ఇదే సమయంలో - మిగతా3లో



### హైకోర్టులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు భారీ ఊరట

- శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కేసులో రంగనాథ్‌ను కమిషనర్‌గా తొలగించాలన్న సింగిల్ బెంచ్
- సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేసిన రంగనాథ్
- విచారణ చేపట్టి, సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు డివిజన్ బెంచ్

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో

# భారీ ఊరట

- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే ఎత్తివేసిన హైకోర్టు
- తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పు
- సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసిన ధర్మాసనం
- ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో జోక్యంపై కీలక వాదనలు
- పథకాల అమలుకు తొలగిన అడ్డంకులు

**హైదరాబాద్**

తెలంగాణలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ పథకాల అమలును నిలిపివేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం రద్దు చేసింది. దీంతో ఈ పథకాల కొనసాగింపునకు మార్గం సుగమమైంది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి ప్రభుత్వం జారీ చేసిన ఎనిమిది జీవోలను సవాలు చేస్తూ విజయ్ గోపాల్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంతో, విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి పథకాల అమలుపై మధ్యంతర స్టే విధించారు. - మిగతా3లో



మంగళవారం 1 సెప్టెంబర్ 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## సేవా సంకల్ప వేడుకల్లో బొట్టు శీను.

**విజయవాడలో జరిగిన కార్యక్రమాల్లో... జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాసులు.**

**గోరంట్ల సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంత్రం.**




భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో నిర్వహించిన సేవ సంకల్ప ఉత్సవాల సమావేశం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సేవ సంకల్ప దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ . రాష్ట్ర సంఘటనా మంత్రి నూకల మధుకర్ జీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. సేవ సంకల్ప రాష్ట్ర కన్వీనర్ ఎస్ దయాకర్ రెడ్డి హాజరయ్యారు.ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవ సందర్భంగా సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 17వరకు జరిగే సేవాపక్వాడ్ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జీ ఎం శేఖర్ మరియు జిల్లా ఫైవ్ మెన్ కమిటీ పక్వాడ్ జిల్లా కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నాను.

# 30 ఏళ్లుగా.... ఇంత విపత్తు ఎప్పుడు లేదు.

**అనంతలో సాగునీటి సలహా మండలి సమావేశం. పంట సాగు చేసిన ప్రతి రైతును ఆదుకుంటాం**

**గోదావరి నీళ్లు వచ్చే ప్రాంతంలోనే పంటలు సాగు చేద్దాం.**

**పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జెసి.అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**


















**అనంతపురం సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంత్రం.**

తుంగభద్ర హై లెవెల్ కెనాల్, గుంతకల్లు బ్రాంచి కెనాల్ కింద రైతుల కష్టాలు 30 ఏళ్లుగా చూస్తున్నానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. అనంతపురంలో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో తాను డ్యాములు, నీటి స్థితి వివరాలను స్వయంగా చూస్తూ అధికారులతో సమీక్ష చేయడం ద్వారా అవగాహన ఉంది.తాను నిరంతరం క్షేత్ర స్థాయిలో రైతాంగం పడే కష్టాలు కళ్ళారా చూసాను.. ప్రకృతితో రైతులు పోరాటం చేస్తుంటారు– సాగుకు నీరు ఇవ్వడంపై చాలా కసరత్తు చేశాము.. రెండు నెలల కిందటే ఆరుతడి పంటలు వేయండి అని చెప్పాం.. ముందే రైతులను ప్రభుత్వం నుంచి అప్రమత్తం చేశాము.. టిబి డ్యామ్ గేట్లు డ్యామేజ్ అయిన సమయంలో ఎంతగానో బాధ పడ్డాను. చరిత్రలో నిలిచిపోయేలా ఒకే సీజన్లో అన్ని గేట్లు ఒకేసారి మార్చడం జరిగింది. ఏదీ డ్యాం కి ఉన్న 33 గేట్లు మారిస్తే అది అల్ ఇండియా రికార్డు అయింది.. రెండేళ్ల కిందట గేటు కొట్టుకుపోతే వెంటనే వేశాము. హెచ్.ఎల్.సిలో ఎనిమిది బ్రిడ్జిలు కూలిపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉంటే గత ఐదు సం.లలో - మిగతా3లో

# కూటమి పాలనలో.... సంక్షేమం, అభివృద్ధి దూసుకెళ్తోంది..!!

**....పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**....పరిటాల ట్రస్ట్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు పంపిణీ**

**.....రాప్తాడు నియోజకవర్గంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం**

**....పింఛన్ దారుల కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్న సునీత**



# సూర్యఘర్... ఇంటింటా కాంతులు నింపాలి..!!

**పుట్టపర్తి మండలం జగరాజు పల్లి లో పర్యటించిన కలెక్టర్.**

**.....పిఎం సూర్య ఘర్' పథకం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్.**





**పుట్టపర్తి,సెప్టెంబర్, 01: సీమ వార్త సాయంత్రం.**

పుట్టపర్తి మండలం జాగరాజుపల్లి గ్రామంలో మంగళవారం 'పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' పథకం కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్ల నాణ్యతను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం సూర్య ఘర్ పథకం పనులను నిర్ణీత గడువులోగా, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.11,987 గృహాలు, పూర్తయినఇన్స్టాలేషన్లు,8,687 గృహాలు,మిగిలిన లక్ష్యం,2,300 గృహాల పనులను సెప్టెంబర్ 2026 ఆఖరు నాటికి పూర్తి చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నారన్నారు. లబ్ధిదారులకు పథకం వల్ల చేకూరుతున్న ప్రయోజనాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులందరికీ ఈ పథకం ద్వారా సంపూర్ణ లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తలుపు తట్టి 4 వేలు ఇస్తున్నాం..!!

**....పేదల ఇంటి తలుపు తట్టి రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నాం**

**....దేశంలోనే 65 లక్షల మందికి అత్యధిక పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్**

**....సీఎం చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం**

**కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధితో సమగ్ర ప్రగతి**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంత్రం.**

పేదల ఇంటి తలుపు తట్టి అర్హులైన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.4 వేల సామాజిక భద్రతా పెన్షన్‌ను అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. - మిగతా3లో



సీమ వార్త సాయంకాలం

మంగళవారం
1 సెప్టెంబర్ 2026

## కదిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్....నల్లరిబ్బండ్లతో నిరసన




**కదిరి సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంత్రం.** ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కదిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నల్లరిబ్బండ్ల నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉదయం నుంచి విధులకు హాజరు అయ్యో ఉద్యోగులు నల్లరిబ్బండ్లు ధరించి నిరసన తెలిపారు. అమరావతి ఏపీ జెఏసి సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జీ వైపి రావు ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లోసత్యసాయి జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ రిజనల్ నాయకులు పి.శంకరప్ప, ఖాళీల్ డిపో కార్యదర్శి కొండారెడ్డి, కోశాధికారి సురేంద్ర, ప్రచార కార్యదర్శి కే. హరికుమార్, జమీర్, వై. ఆర్. చంద్ర,పి. శివయ్య, మనోహర్ రెడ్డి, రామమోహన్,డి. శ్రీరాములు, గ్యారేజ్ కార్యదర్శి అక్బర్, గ్యారేజ్ నాయకులు పురుషోత్తం, ఆచారి కె ఎస్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై.... ఎంప్లాయిస్ యూనియన్ వినతి.



**కదిరి సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంత్రం.** కదిరి డిపోలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ కదిరి డిపో కమిటీ మంగళవారం డిపో అధికారులకు సమస్యల మెమొరండాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని కదిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే దివాకర్, కొండారెడ్డి, సత్య సాయి జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి శంకరప్ప ఆధ్వర్యంలో కదిరి డిపో అసిస్టెంట్ మేనేజర్ పద్మావతికి అందజేశారు. కండక్టర్ల వాడుతున్న టి మ్ములు చార్జింగ్ అయిపోవడంతో టిక్కెట్లు ప్రయాణీలకు అందజేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. అధికారుల ఆదేశాల మేరకు డిపోలో 1/2019 సర్కులర్ ను అమలు చేయాలన్నారు. స్త్రీ శక్తి కారణంగా ప్రయాణికుల రద్దీ పెరిగిందని అందుకు అనుగుణంగా బస్సు సర్వీసులు పెంచాలన్నారు. బస్సు సర్వీసులు కండిషన్లో ఉంచాలన్నారు. డిపో గ్యారేజ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్ష కార్యదర్శులతో పాటు కోశాధికారి సురేంద్ర, వై ఎల్ ఎన్ రెడ్డి, ఎరప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బస్ స్టాప్‌లలో బస్సులను తప్పనిసరిగా ఆపాలి ఆర్టీసీ డిఎం



**సోమందేపల్లి సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద మంగళవారం హిందూపురం ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ సిబ్బందితో కలిసి ఆర్టీసీ బస్సులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ప్రతి ఆర్టీసీ బస్సులలో కేవలం పదిమంది అంతకంటే తక్కువగా ప్రయాణికులు ఉండడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి బస్సును స్టాప్ లలో తప్పనిసరిగా ఆపాలని ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సూచించారు. కొత్తపల్లి క్రాస్, పెద్దమ్మ గుడి, వైఎస్ఆర్ సర్కిల్ లలో ఎక్స్ ప్రెస్, ఆర్డినరీ బస్సులను ఆపాలని ఆదేశించారు. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించేలా బస్సులు ఆపకుండా వెళితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అవ్వ తాతలకి తొలిరోజే పెన్షన్ అందాలి.

**మండలంలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి.**





**గోరంట్ల సెప్టెంబర్ 01 సీమ వార్త సాయంత్రం.** ప్రతినెల ఒకటో తేదీనే ప్రతిచోట మొదటి రోజే అవ్వ తాతలకి 100% పెన్షన్లు అదే విధంగా సిబ్బంది చురుకుగా పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి సమత పేర్కొన్నారు. మండల పరిధిలో భాగంగా మంగళవారం ఎంపీడీఓ కమలా బాయితోపాటు డీపీవో మల్లపల్లి గ్రామ పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా పెన్షన్ పంపిణీ ప్రక్రియను పరిశీలించి, లబ్ధిదారులను స్వయంగా అడిగి పెన్షన్ పంపిణీ సక్రమంగా జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్‌ను సందర్శించి, అక్కడ వర్మీ కంపోస్ట్ తయారీకి సంబంధించిన విధానాన్ని పరిశీలించారు. వర్మీ తయారీ ప్రక్రియను సక్రమంగా నిర్వహించడం, షెడ్‌ను పరిశుభ్రంగా ఉంచడం తదితర అంశాలపై సిబ్బందికి అవసరమైన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు

## తలుపు తట్టి 4 వేలు ఇస్తున్నాం..!!

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం పుట్టపర్తి మండలం పెడబల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వారి సమస్యలకు పరిష్కారం చూపాలని అక్కడికక్కడే అధికారులకు సూచించారు. ప్రజలు విన్నవించిన సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర ఎంతో ఓపిగ్గా విని వారి సమస్యకు అధికారుల ద్వారా పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలోనే సుమారు 65 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు రూ.2693.90 కోట్లు సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవడం గర్వకారణమన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ప్రభుత్వం నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. పెన్షన్ ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితరులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూనే రాష్ట్రంలో మౌలిక వసతులు, విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మండల కన్వీనర్ సొసైటీ అధ్యక్షులు విజయకుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, సామకోటి ఆదినారాయణ ,టీడీపీ నాయలు నాగరాజు, పుల్లయ్య, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఓబులేసు శ్రీరాములు , కూటమి పార్టీల నాయకులు భాస్కర్ రెడ్డి, మహానంద ,మురళి, రాజేంద్ర ,శ్యామల ,వాణి , మోథీ ప్రభుత్వ అధికారులు డిప్యూటీ ఎంపీడీఓ ఇందిరాబాల , రాజశేఖర్ ,శంకర్ రెడ్డి ,సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్థులు,టీడీపీ ,బిజెపి,జన సేన నాయకులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో.... సంక్షేమం, అభివృద్ధి దూసుకెళ్తోంది..!!

**రాప్తాడు సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంత్రం.**




కూటమి పాలనలో సంక్షేమం,అభివృద్ధి దూసుకెళ్తోందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండల కేంద్రంలో ఆమె పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ ఆమె పింఛన్లను అందజేశారు. పక్షావాతంతో మంచానికి పరిమితమైన వారికి 15వేలు, వివిధ సమస్యలు ఉన్నవారికి 6వేలు పింఛన్లు అందజేసి.. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభుత్వ సాయం లేకపోతే.. మేము ఇలా ఉండే వారం కాదని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సునీతకు ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పాడి రైతులకు 50శాతం సబ్సిడీతో మంజూరైన పశువుల దానాను అందజేశారు. రాప్తాడు, గంగులకుంట, రామినేపల్లి గ్రామాలకు చెందిన వారికి.. ఒక రైతుకు 11వందల రూపాయలు విలువ చేసే దానాను 50శాతం సబ్సిడీతో పంపిణీ చేశారు. ఆ తర్వాత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 68వ జయంతి సందర్భంగా తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కక్కలపల్లి టమోటా మండీల నిర్వాహకుల సహకారంతో, పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాప్తాడు మండలానికి చెందిన 20మంది చిరు వ్యాపారులకు 3లక్షల రూపాయల విలువైన, 20తోపుడు బండ్లను అందజేశారు. ఈకార్యక్రమంలో రాప్తాడు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోయపాటి సుధాకర్, ఉపాధ్యక్షుడు గంగులకుంట కృష్ణ, కన్వీనర్ కొండప్ప, పార్లమెంట్, నియోజకవర్గ కమిటీల సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో తోపుడుబండ్లు లేక చిరు వ్యాపారులు రోడ్డు పక్కన ఒక చోట కూర్చొని విక్రయించుకునే వారన్నారు. ఇప్పుడు ఈ బండ్లు రావడం వలన అన్ని ప్రాంతాలకు తిరుగుతూ చిరు వ్యాపారాలు చేసుకోవచ్చన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలను పరిటాల ట్రస్ట్ ద్వారా చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందుతున్నాయన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నవారికి 15వేలు, వికలాంగుల పింఛన్ 6వేలు వస్తోందన్నారు. అనారోగ్యంతో మంచాన పడినప్పటికీ ప్రభుత్వం ఇచ్చే సాయం వారిని ఆదుకుంటోందన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా మేము పని చేస్తున్నామన్నారు. పండమేరు వెంకటరమణస్వామి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టామని.. ఇప్పుడు ఇక్కడ బ్రిడ్జి కూడా నిర్మిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

## 30 ఏళ్లుగా.... ఇంత విపత్తు ఎప్పుడు లేదు.

-మొదటిపేజీ తరువాయి

పట్టించుకోలేదు. అలాగే వదిలేస్తే.. కొత్తవి నిర్మించాం..

- కేంద్ర ప్రభుత్వం నిర్దేశాల మేరకు జూలై 31, 2027 వరకు సరిపడా నీటిని నిల్వ చేసుకోవాలని తెలిపారు.
- కృష్ణ యాజమాన్య బోర్డు సమావేశం జరగాల్సింది వాయిదా పడింది. అయినా కూడా ఏ విధంగా రైతులకు నీళ్లు ఇవ్వాలనే అంశంపై ప్రయత్నం చేస్తున్నాం.
- ముందుగా జిల్లాలో త్రాగునీరు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.. ముందుగా తాగునీటికి నీళ్లు ఇచ్చాకే చెరువులకు ఇవ్వాలి అన్న విషయం ఆలోచిస్తాం..
- రాష్ట్రంలో గోదావరి నీళ్లు వచ్చే చోట మినహా ఎక్కడా పంటలు వేయకూడదు అని నిర్ణయించాం.. డ్రైస్పెల్ వల్ల వేస్టేజ్ అయ్యే నీరు పెరిగిపోయింది..
- గేట్ల మార్పు కి ఇరిగేషన్ శాఖ మంత్రి ఎంతగానో సహకరించారు.
- వెలిగొండ రిజర్వాయర్ ఒక చరిత్ర. మార్కాపురం లో కూడా నీటి సమస్య ఎక్కువగా ఉంది.. వెలుగొండ ప్రారంభం చారిత్రాత్మకం.. ఉమ్మడి ప్రకాశం జిల్లా కష్టాలు తీర్చేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారు.
- ఈ విపత్కర ఎల్నినో నేపథ్యంలో రైతులు వరి, మిర్చి వేయొద్దని సూచన అందరికి చేరాల్సిన అవసరం ఉంది.- ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో.. అందరూ సహకరించాలి
- 80 రోజుల ప్రణాళికను ఇరిగేషన్ శాఖ వారు తయారు చేయాలి.
- నవంబర్ 10 వరకు టీబీ డ్యాం నీరు వచ్చేలా అధికారులు ప్లాన్ చేయండి..తుంగభద్ర డ్యామ్ మూసివేసేలోపు.. 10వ తేదీ నవంబర్ లోపు వచ్చే నీటిని వీలైనంత ఎక్కువగా మనం వాడుకునేలా ఉండాలి. రైతులు మిర్చి, వరి వేయరాదు. నీటిపై 4వ తేదీ అనంతరం మరోసారి చర్చించి క్లారిటీ ఇద్దాం.- పీఏబీఆర్ లో నీటి నిల్వలు తగ్గకుండా చూడండి
- వరి, మిర్చి పంటలకు నీరు ఈ సారి ఇచ్చే అవకాశం లేదు..ఆరుతడి పంటలకు మాత్రమే నీరు..
- రైతులతో అనవసరంగా ఖర్చుపెట్టించే పనులు చేయొద్దని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా..
- వచ్చిన నీటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో సలహాలు ఇవ్వండి..
- ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం..
- రైతులకు సక్రమంగా అవగాహన కల్పిస్తూ వారు అనవసరంగా పెట్టుబడి పెట్టీ నష్టపోకుండా కృషి చేస్తున్నాం. పంట వేసిన ప్రతి రైతును కాపాడడానికి చర్యలు తీసుకుంటాం.
- ఉద్యాన పంటలు ఏ విధంగా కాపాడాలో అధికారులు చర్యలు చేపట్టండి..రైతులకు అవగాహన కల్పించాలి..పరిస్థితిని రైతులకు వివరించండి..
- రైతుల విషయంలో ఎక్కడ బలవంతపు చర్యలు వద్దు..
- ఈ రోజు నుంచే ఆరుతడి పంటలకు కింద నీరు విడుదల చేస్తున్నాం..

## దేవేగౌడ ఆశీస్సులు పొందిన... రాయల మురళి.



**అనంతపురం సెప్టెంబర్ 01 సీమ వార్త సాయంత్రం.** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాష్ట్రమాజీ కార్యదర్శి రాయల్ మురళి ముందస్తు జన్మదిన సందర్భంగా మంగళవారం బెంగుళూరు లోని పద్మా నగర్ లోనిభారత మాజీ ప్రధాని దేవే గౌడ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాయల మురళి గారు మాజీ ప్రధానిని సత్కరించి సన్మానించారు రాయల్ మురళి జన్మదిన సందర్భంగా ముందస్తుగా రాయల మురళికి శాలువా కప్పి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు ఆశీర్వదించారు దీర్ఘాయుష్మాన్ భవ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించి ఉన్నత పదవులు పొందాలని ఆశిస్సులు అందజేశారు

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు.

**మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్**



**తాడిపత్రి సెప్టెంబర్ 1 సీమ వార్త: సాయంత్రం.** అర్హులైన ప్రతి ఒక్కరికీ వారి ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు టీడీపీ మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ తెలిపారు. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని నందలపాడులో శనివారం సచివాలయ సిబ్బంది సహకారంతో ఆయన ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నందలపాడులో మొత్తం 312 పెన్షన్లు ఉన్నాయని, వాటిలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లు 242, వికలాంగుల పెన్షన్లు 56, సింగిల్ ఉమెన్ పెన్షన్లు 8, రూ.15 వేల చొప్పున 4 డీఎంహెచ్ఓ పెన్షన్లు ఉన్నాయని తెలిపారు. మొత్తంగా రూ.14,12,500 లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్లను 3 వేల నుంచి 4 వేలకు పెంచి ప్రతి నెలా 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ కోసం సచివాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు అలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా ఇంటికే తెచ్చి ఇస్తున్నామన్నారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు “చంద్రబాబు , ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి వల్లే నెల నెలా పెన్షన్ ఇంటికి వస్తోంది” అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ శబ్నం, సిబ్బంది రామయ్య, కవిత, ఇజ్రాయిల్, రామాంజినేయులు, మురళి పాల్గొన్నారు.

## హెచ్ సిద్దాపురంలో ఘనంగా సిద్ధలింగేశ్వర స్వామి వేడుకలు


**....సిద్ధలింగేశ్వర స్వామి ఉత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు**



**డి.హిరేహాల్ సెప్టెంబర్ 01 సీమవార్త సాయంకాలం :** డి హిరేహాల్ మండలం హెచ్ సిద్దా పురం గ్రామంలో సిద్ధలింగేశ్వర స్వామి ఉత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామం లోని ఊరు బావి నుంచి గంగజలాలను ప్రత్యేక పూజలతో తీసుకుని, డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ సిద్ధలింగేశ్వర స్వామి ఆలయం వరకు భక్తులు ఊరేగింపుగా తరలించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారి వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గంగజలాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తుల శివనామస్మరణ, డప్పు వాయిద్యాలతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది

## ఓబులాపురం స్మశాన వాటికలో కంపచెట్ల తొలగింపు

**......కంపచెట్లతో నిండిన స్మశాన వాటికను శుభ్రం చేయించిన ఓబులాపురం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాయప్ప**





**డి హిరేహాల్ సెప్టెంబర్ 01 సీమవార్త సాయంకాలం** డి హిరేహాల్ మండలం ఓబులాపురం గ్రామంలోని స్మశాన వాటికలో విపరీతంగా పెరిగిన కంపచెట్లు, పిచ్చిమొక్కలతో ఇబ్బందికరంగా మారిన పరిస్థితిని గమనించిన ఓబులాపురం గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షుడు తాయప్ప తన సొంత నిధులతో వాటిని తొలగించారు. స్మశాన వాటిక పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా కంపచెట్లు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు. సొంత నిధులతో స్మశాన వాటికను శుభ్రం చేయించిన తాయప్పను గ్రామస్థులు అభినందించారు.

సీమ వార్త సాయంకాలం

మంగళవారం
1 సెప్టెంబర్ 2026

# బెస్ట్ యూనివర్సిటీ లో... ఫస్ట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**గోరంట్ల, సెప్టెంబర్ 01 సీమ వార్త సాయంత్రం.** స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ మరియు కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్, సైన్స్ అండ్ అప్లైడ్ రీసెర్చ్ పూర్వ విద్యార్థులను ఒకచోట చేర్చి, బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ తన లిమొదటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం 2026లిను 01 సెప్టెంబర్ 2026న యూనివర్సిటీ క్యాంపస్‌లో విజయవంతంగా నిర్వహించింది.పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ విలువైన అనుభవాలను, మరపురాని క్షణాలను, మరియు వృత్తి ప్రస్థానాలను ప్రస్తుత విద్యార్థులు మరియు అధ్యాపకులతో పంచుకున్నారు. బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలు, విలువలు, మరియు అభ్యాస అనుభవాలు తమ వృత్తిని నిర్మించుకోవడానికి మరియు తమ తమ రంగాలలో విజయం సాధించడానికి ఎలా సహాయపడ్డాయో వారు వివరించారు. వారి సంభాషణలు ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిని మరియు విలువైన అంతర్దృష్టులను అందించాయి.

రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. ఇమ్మాన్యుయేల్ స్వాగతోపన్యాసంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఆయన పూర్వ విద్యార్థులకు ఆత్మీయంగా స్వాగతం పలికి, యూనివర్సిటీకి మరియు దాని పూర్వ విద్యార్థులకు మధ్య బలమైన మరియు జీవితకాల సంబంధాన్ని కొనసాగించాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. యూనివర్సిటీ యొక్క నిరంతర వృద్ధి మరియు అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు ఒక అంతర్భాగమని ఆయన ఉద్ఘాటించారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. నాగజ్యోతి, పూర్వ విద్యార్థులు వారి వారి వృత్తి జీవితాలలో సాధించిన విజయాలు మరియు చేసిన కృషిని అభినందిస్తూ, విశ్వవిద్యాలయం యొక్క పురోగతి గురించి మాట్లాడారు. ఆమె ఇలా అన్నారు, లిలి"మీరు బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీకి మార్గదర్శకులు. పూర్వ విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో మార్గదర్శకత్వం మరియు మద్దతు అందించినందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు మార్గదర్శకులకు కృతజ్ఞతలు తెలిపారు. వారు విద్యార్థులతో ముచ్చటించి, వృత్తి అభివృద్ధి, వృత్తి నైపుణ్యాలు మరియు నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతపై ఆచరణాత్మక సలహాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థుల చురుకైన భాగస్వామ్యానికి మరియు సాధించిన విజయాలకు విశ్వవిద్యాలయ యాజమాన్యం తమ అభినందనలు తెలియజేసింది. ఛైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా జీ మరియు ఛాన్సలర్ డాక్టర్ రూపా వాసుదేవన్ పూర్వ విద్యార్థులందరికీ తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, విశ్వవిద్యాలయంతో అనుబంధం కొనసాగించాలని మరియు దాని భవిష్యత్ అభివృద్ధికి దోహదపడాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థులతో పాటు లిడీన్ అకాడమిక్స్ డా. రామ్‌గోపాల్ మోపురి, డీన్ సీట్ డా. ఎం. ముని బాబు, డీన్ కాసర్ డా. వందన, డీన్ సామ్స్ డా. జి. గణేష్ కుమార్ రాయ్ హాజరయ్యారు. మొదటి పూర్వ విద్యార్థుల సమావేశం 2026, విశ్వవిద్యాలయానికి మరియు దాని పూర్వ విద్యార్థులకు మధ్య బంధాన్ని బలపరుస్తూ, సానుకూల మరియు స్ఫూర్తిదాయకమైన రీతిలో ముగిసింది. రాబోయే సంవత్సరాలలో విశ్వ విద్యాలయం యొక్క విద్యా, వృత్తిపరమైన మరియు సంస్థాగత అభివృద్ధికి దోహదపడే శక్తివంతమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను స్థాపించడంలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

## విద్యుత్ బిల్లుల చెల్లింపు పై అవగాహన సదస్సు



**మడకశిర సెప్టెంబర్1 సీమ వార్త** మండల పరిధిలోని జమ్మానిపల్లి గ్రామం లో విద్యుత్ సిబ్బంది జన బాట కార్యక్రమం పై విద్యుత్ బిల్లులు ఫోన్ పే ద్వారా ఎలా చెల్లించాలి అవగాహన కల్పించిన విధ్యుత్ అధికారులు. మంగళవారం మండల పరిధి లోని గౌడనహళ్ళి పంచాయతీ జమ్మానిపల్లి గ్రామం లో విధ్యుత్ అధికారులు విద్యుత్ జనబాట కార్యక్రమం లో భాగంగా కరెంటు బిల్లులు ఆన్లైన్ పేమెంట్ ఫోన్ పే ద్వారా ఎలా చెల్లించాలి తదితర అంశాలు పై అవగాహన కల్పించారు ఫోన్ పే అందుబాటులో లేని వారు మీ సేవా కేంద్రం లో చెల్లించవచ్చు అని తెలిపారు .ఈ కార్యక్రమం లో లైన్ ఇన్స్పెక్టర్ అంజినప్ప, లైన్ మెన్లు రమేష్, నవీన్, రవి, రామి, క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు, గ్రామస్తులు శివప్ప, అంజినప్ప ,పెదయ్య, రామాంజినేయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించిన ఎమ్మెల్యే జేసీ

**హామీ ఇచ్చిన వారంలోనే రేషన్ షాపు ఏర్పాటు**



**తాడిపత్రి, ఆగస్టు 31 సీమ వార్త సాయంత్రం:** తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చొరవతో వారంలోనే జేసీ నాగలక్ష్మమ్మ (ఆర్.డి.టి) కాలనీ ప్రజలకు చౌకదుకాణం (రేషన్ షాపు) సమస్య పరిష్కారమైంది. పుట్లూరు రోడ్డులోని జేసీ నాగలక్ష్మమ్మ కాలనీలో సుమారు 500 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడ ప్రభుత్వ చౌకదుకాణం లేకపోవడంతో ప్రతి నెలా రేషన్ కోసం గన్నేవారిపల్లి, టైలర్స్ కాలనీ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 26న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కాలనీకి వచ్చిన సందర్భంగా ప్రజలు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి, గన్నేవారిపల్లి దుకాణం నుంచి స్టాక్ ను తెప్పించి కాలనీలోనే రేషన్ పంపిణీ చేసేలా ఆదేశించారు. సమస్య చెప్పిన ఆరు రోజుల్లోనే కాలనీలో రేషన్ పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఇకపై ప్రతి నెలా మొదటి వారంలోనే కాలనీలోనే రేషన్ పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. మంగళవారం సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్, టీయన్ టీయుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్ నాయుడు కాలనీలో రేషన్ దుకాణాన్ని ప్రారంభించి ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేశారు. తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి కాలనీ వాసులు "థాంక్యూ ఎమ్మెల్యే సార్" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఆర్టీసీ సిబ్బంది




**మడకశిర ఆగస్టు 1 సీమ వార్త సాయంకాలం** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జేఏసీగా కలిసి ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపో నందు మంగళవారం ప్రజా రవాణా ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి తమ తమ విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి పి రంగనాథ్ , డిపో ట్రెజరర్ టీ ప్రకాష్ నాయుడు, నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో కార్యదర్శి కరియప్ప , డిపో అధ్యక్షులు ముద్దప్ప , రిజ్వాన్, అజీజ్, ఎంప్లాయిస్ యూనియన్ డిపో నాయకులు జి మహిపాల్, దాసప్ప, ఈశ్వరప్ప , నరేంద్ర గౌడ్, వెంకటేష్ వసంత, అయూబ్ ఖాన్ , అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాక్షర భారతి స్టాటిస్టికల్ అధికారి

**పి. సూర్యనారాయణ కి జన్మదిన శుభాకాంక్షలు**

**మడకశిర సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంకాలం** బహుముఖ ప్రజ్ఞాశాలి, అజాతశత్రువు, ఉద్యోగ, ఉపాధ్యాయ లోకానికి ఎల్లవేళలా అమూల్య సలహాలను అందిస్తూ, తలలో నాలుకలా ఉంటూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషనకు వెన్నెముకలా ఎల్లవేళలా అన్ని విధాలుగా ఆదుకుంటున్న జిల్లా సాక్షరతాధికారి పి. సూర్యనారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అభిలాషిస్తూ ఆకాంక్షిస్తూ యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే భూతన్న జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డుపై హైవేపై గణేష్ చందా పేరిట వాహనదారులను అడ్డ గిస్తే చర్యలు




మడకశిర సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంకాలం మండల పరిధి లోని కొన్ని గ్రామాలలో హైవే , ఇతర రహదారులపై పిల్లలు, యువకులు గణేష్ చతుర్థి సందర్భంగా హైవే మరియు ఇతర రహదారులను నిర్బంధించి బలవంతంగా చందాలు వసూలు చేస్తున్నారు, వీటి ద్వారా హైవే ల పై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది ప్రజలు అసౌకర్యానికి లోనవుతున్నారు కావున తల్లితండ్రులు తమ చిన్న పిల్లలకు పర్యవసానాలు వివరించి జాగ్రత వహించాలని సూచించి తమ పిల్లలు హైవే పై తాళ్లు అడ్డం పెట్టి వాహనాలను ఆపుటకు ప్రయత్నించుట ప్రమాదం. కావున అటువంటి చర్యలు నివారించాలని మరియు యువకులు మరియు ప్రజలు రహదార్లు అడ్డగించి ట్రాఫిక్ అంతరాయం కలిగించడం, ప్రజల వద్ద నుండి బలవంతపు చందాలు సేకరించడం నివారించి, గణేష్ ఉత్సవాలు ప్రజల అందరూ ఆనందించే, హర్షించే విధంగా జరుపుకోవాలని సీఐ రాజకుమార్, ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

## ఎద్దుల బండిని ఢీకొని... యువకుడు మృతి.

**వానవోలు వాసి తిప్పరాశి పల్లి వద్ద ప్రమాదానికి లోని అక్కడికక్కడే మృతి.**

**సంఘటన స్థలాన్ని సందర్శించిన... టిడిపి మండల కన్వీనర్.**



**గోరంట్ల సెప్టెంబర్ 1 సీమ వార్త సాయంత్రం.** ఎద్దుల బండి ని ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వానవోలు గ్రామానికి చెందిన జనార్ధన్(22) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకెళితే వానవోలు గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహప్ప కుమారుడు జనార్ధన్ గత కొంతకాలంగా కియా అనుబంధ సంస్థలు ఉద్యోగం చేసుకుంటున్నాడని రోజువారిలో భాగంగా మంగళ వారం ఉదయం విధులు పూర్తిచేసుకుని సుగ్రామానికి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇందు లో భాగంగా మృతుడు జనార్ధన్ తన ద్విచక్ర వాహనంలో వస్తుండగా తిప్పరాసుపల్లి గ్రామం వద్ద గ్రామంలో నుంచి ప్రధాన రహదారులకు ఎద్దుల బండి మలుపు తిరుగుతుండగా గోరంట్లవైపు నుంచి ద్విచక్ర వాహంలో వస్తున్న మృతుడు జనార్ధన్ నేరుగా వచ్చి ఆ ఎద్దుల బండిని ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. అయితే ఈ సంఘటనతో తీవ్రంగా గాయపడిన జనార్ధన్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్ తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయ కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం పెనుగొండకు తరలించారు.

## పేదలకు 5 రూపాయలకే..... అన్నం పెట్టి అన్నపూర్ణేశ్వరి సవితమ్మ.

**...అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ ఏర్పాటు పరిశీలించిన కూటమి నాయకులు.**

**పాల్గొన్న... పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఉత్తమ రెడ్డి. రవి మోహన్.**





**గోరంట్ల సెప్టెంబర్ 01 సీమ వార్త సాయంత్రం.** పెనుగొండ శాసనసభ్యులు అన్నపూర్ణేశ్వరి రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ సొంత నిధులతో గోరంట్ల పట్టణ బస్టాండ్ వద్ద త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రారంభోత్సవ ఏర్పాటును పరిశీలిస్తున్న కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ ఉత్తమ్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రవి మోహన్, సీనియర్ నాయకులు గుంటి పల్లి ఈశ్వరయ్య, స్టోర్ డీలర్ కన్నా రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్, మహేంద్ర, సుభాన్, రోహిత్, ప్రతాప్ నాయుడు, అమర్నాథ్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ గంగాధర్, వెంకటాచలం, భజంత్రీ శంకర, షబ్బీర్,గంగాధర్, ముని, డీలర్ సోము, కళ్యాణ్,సాయినాథ్ రెడ్డి, గోవిందు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో స్థిరపడినా... సొంత ఊరిపై తగ్గని మమకారం.

**2 గ్రామాల్లో 2 పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యాసామాగ్రి, ఉపాధ్యాయులకు సిబ్బందికి దుస్తులు పంపిణీ.**

**వానవోలు వాసి బాలరాజు, లక్ష్మీ దంపతుల ఔదార్యం.**





**గోరంట్ల సెప్టెంబర్ 01 సీమ వార్త సాయంత్రం.** బెంగళూరు వాస్తవ్యులు బాలరాజు మరియు ఆయన సతీమణి లక్ష్మి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వానవోలు లో చదువుచున్న పిల్లలందరికీ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చలమయ్యగారి పల్లి పాఠశాలల లో చదువుచున్న పిల్లలందరికీ చదువుకు తగిన మెటీరియల్ అనగా నోట్ బుక్స్, పెన్నులు, కంబాక్స్ ఇతర సామాగ్రి ఇవ్వడం జరిగింది. అదే విధంగా పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు బట్టలు, వంట వారికి ఆయాకు బట్టలు ఇవ్వడం జరిగింది. పిల్లలందరికీ స్వీట్ పంచడం జరిగింది. ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే విధంగా బాలరాజు పిల్లలకు ఇచ్చిన మెటీరియల్స్ బాగా చదువుకు ఉపయోగ పడుతుందని, బాగా చదివి ప్రయోజకులు కావాలని ఆయన పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ లలితా బాయ్, టీచర్స్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. ఆఖరిగా అతితులకి పాఠశాల తరపున, పిల్లల తరపున సన్మానం చేయడం జరిగింది.అదేవిధంగా చలమయ్య గారిపల్లి లో హెడ్మాస్టర్ సుజాత గ్రామస్తులు పిల్లలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అతిధులకి పాఠశాల తరపున పిల్లల తరపున సన్మానం చేయడం జరిగింది.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881